Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
రాయలసీమ జిల్లాలు
సోమవారం | 1 జూలై 2024 పేజీలు 8

## శ్రీవారి సేవలో టీమిండియా మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్



**తిరుమల సూర్య వాస్తవం:** టీమిండియా మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్ వెంకటేశ్వర స్వామిని ఆదివారం ఉదయం దర్శించుకున్నారు. దర్శనం అనంతరం రంగనాయక మండపంలో తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం ఆలయ వెలుపల మీడియాతో మాట్లాడుతూ టీ20 ప్రపంచకప్ విజయంతో140 కోట్ల మంది భారతీయులు గర్వపడేలా చేశారన్నారు.రాహుల్ ద్రవిడ్, రోహిత్ శర్మ, టీమ్ ఇండియాకు నా ప్రత్యేక అభినందనలు అన్నారు. కోహ్లి, రోహిత్ శర్మ ప్రపంచకప్ సాధించిన తర్వాత టీ20కి రిటైర్మెంట్ ప్రకటించడం చాలా సముచితం అన్నారు.వన్డే, టెస్టు క్రికెట్‌లో రోహిత్, కోహ్లి తమ ప్రత్యేక పాత్రలను పోషించి జట్టును విజయపథంలో నడిపిస్తారని ఆశిస్తున్నాను అన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న మంత్రి కొలుసు పార్థసారథి

**తిరుమల సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కుటుంబ సభ్యులతో ఆదివారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం రంగనాయక మండపంలో తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం ఆలయ వెలుపల మీడియాతో మాట్లాడుతూ గెలిపించిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. స్వామివారి దర్శనం కోసం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని కంపార్టుమెంట్లన్నీ భక్తులతో నిండిపోయాయి. దీంతో శ్రీవారి సర్వ దర్శనానికి 18 గంటల సమయం పడుతోంది. ఆదివారం శ్రీవారిని 80,404 మంది భక్తులు దర్శించుకోగా, 35,825 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. వెంకన్న హుండీ ఆదాయం రూ.3.83 కోట్లు సమకూరినట్లు టీటీడీ అధికారులు తెలిపారు.

# ప్రైవేట్ స్కూల్లో యూనిఫామ్ పుస్తకాల పేరుతో దోపిడీ

**-నోటీస్ బోర్డులో కనపడని ఫీజు వివరాలు**

**-ప్రైవేటు పాఠశాలల తీరు నియంత్రించే వాళ్ళు లేరా..?**

**-పెన్ -పెన్సిల్ తప్ప అన్ని స్కూల్లోనే తీసుకోవాలా...?**

**రాజంపేట డివిజన్ ప్రత్యేక ప్రతినిధి సూర్య వాస్తవం:** రాజంపేట డివిజన్ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పుస్తకాలు,ఫీజులు, యూనిఫాంల పేరుతో తల్లిదండ్రులను దోపిడీ చేస్తోంది.వేలాది రూపాయలు అడ్డగోలుగా ముక్కుపిండి వసూలు చేస్తున్నారు.దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. విద్యార్థుల తల్లితండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చదివించాలనే మోజులో నానా అవస్థలు పడి వేలాది రూపాయలు చెల్లిస్తున్నారు.విద్యార్థుల తల్లితండ్రుల బలహీనలతను ఆసరాగా తీసుకొని ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలు దోపిడీ చేస్తున్నారు. పాఠశాలలకు ఆట స్థలం కాని కనీస మౌళిక వసతులు గాని లేవు.విద్యాశాఖ అధికారులు ముడుపులు తీసుకొని ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు ఇస్తుండటంతో ఏళ్ల తరబడి కొన్ని ప్రైవేట్ పాఠశాలలు అలాగే నడుస్తున్నాయి.ఇదంతా ఒక ఎత్తుకాగా పుస్తకాలు,యూనిఫాం పేరుతో ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేని విదంగా దోపిడీ చేస్తున్నారు ఒక్కో విద్యార్థి నుంచి తరగతులను బట్టి రూ.4వేల నుంచి రూ.9వేలు వరకు. పుస్తకాల కోసం,యూనిఫాంకు రూ.2 నుంచి రూ.6 వేలు వసూళ్లు చేస్తున్నారు ప్రైవేట్ పాఠశాలలు అడ్డగోలుగా వేలాది రూపాయలు వసూళ్లు చేయటం పట్ల విద్యార్థుల తల్లితండ్రులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

**ప్రైవేటు పాఠశాల నియంత్రించే వాళ్ళు ఎవరు..?ఎక్కడ...?**



**ఫీజు నోటీసు బోర్డులో నమోదు చేయాలి**

ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు నియంత్రణను పక్కనపెట్టి ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు.ఫీజులు ఏక్లాస్‌కు ఎంత తీసుకుంటారు అన్నది నోటీసు బోర్డులో నమోదు చేయాలి.కానీ విద్యార్థి సంఘాలు పదే పదే చెబుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.ఫీజులు వసూలుతోపాటు పుస్తకాల పేరుతో మరి కొంత లాగుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా లేక ప్రైవేటు మామూళ్ల మత్తులోనే ఉంటారా వేచి చూడాలి. ప్రైవేట్ స్కూల్స్ లో కనపడని నిబంధనలు ప్రైవేటు పాఠశాలలు కొన్ని నిబంధనల ప్రకారం నడవడం లేదు.పాఠశాలలకు మైదానాలు ఉండవు,రిజిస్ట్రేషన్ కోసం ఎక్కడో మైదానం చూపిస్తారు.అది ఎక్కడుందో విద్యార్థులకు ఎప్పటికీ తెలిసే పరిస్థితి ఉండదు.నియోజకవర్గంలో రోడ్డు పక్కనే విద్యా సంస్థలు నడుపుతూ విద్యార్థులను శబ్ద కాలుష్యానికి గురి చేస్తున్నారు.చాలా స్కూళ్లలో ఫైర్ సేఫ్టీ కూడా ఉండడం లేదు.ఉన్నా నామమాత్రమేనని పాఠశాలలు నిర్వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.



రెండు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్ర రవాణా, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం మధ్యాహ్నం విశాఖపట్నం చేరుకున్నారు. పలువురు అధికారులు వారిని కలిసి శాలువాలతో సత్కరించారు.

అన్నమయ్య, సూర్య వాస్తవం

## జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి

### -కాంగ్రెస్ నేత తులసిరెడ్డి

**కడప బ్యూరో సూర్య వాస్తవం:**కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ సీనియర్ నేత తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కాంగ్రెస్ రాష్ట్ర విభజన సమయంలో చట్టంలో చేర్చిందన్నారు. ఏపీలో 2014-19 ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉంటే స్టీల్ ప్లాంట్ పూర్తయ్యేదన్నారు. కడప జిల్లాలో అన్ని వనరులు ఉన్నాయని, ఎన్డీఏ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉంటే స్టీల్ ప్లాంట్ నిర్మించాలన్నారు.



## నేడు యన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణి

**రాజంపేట డివిజన్ ప్రతినిధి సూర్య వాస్తవం:** వితంతువులకు, వృద్ధులుకు ఒకేసారి 3వేల నుండి 4వేలకు పెంచి అలాగే దివ్యాంగులకు 3వేల నుండి 6వేలకు పెంచి జులై 1నుండి అమలుచేస్తున్న కూటమి ప్రభుత్వం,లిఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం 2వేల రూపాయల పెన్షన్ ను 3వేలకు పెంచేందుకు 5సంవత్సరాలు కాలం పట్టిందని,యన్ డి ఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలినెల నుండే పెన్షన్ ను 3వేల నుండి4వేలకు పెంచి ఇవ్వడంతో వితంతువులు,వృద్ధులు,దివ్యాంగులుహర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భూమిని ఆక్రమించి అన్యాయం చేస్తున్నారు..!



**కడప సూర్య వాస్తవం:** నాలుగు దశాబ్దాలుగా తన అధీనంలో ఉన్న భూమిని ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆక్రమించారంటు సిగమాల వెంకటసుబ్బమ్మ అనే మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. వల్లూరు, చెన్నూరు మండలాల సరిహద్దులో దుగ్గనపల్లి రెవిన్యూ గ్రామ పొలం సర్వే నెంబర్ 103-ఏ లో 6.70ఎకరాలు విస్తరణం లో భూమిలో 90సెంట్లు తన అధీనంలో ఉందని చెప్పారు. ఈ భూమి వంక పరంబోకు అయినప్పటికీ రెవిన్యూ అధికారుల సూచనలు మేరకు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు వివరించారు. ఇందుకు సంబంధించి పన్ను కూడా చెల్లించినట్లు ఆమె వివరించారు. ఇదిలా ఉంటే సుభాన్ బాషా, గంగాదేవి అనే వారు తమకు సంబందించిన సర్వే నెంబర్ 104-బి 1,104-బి 2లలోని 2.56ఎకరాల భూమి రియల్ ఎస్టేట్ వ్యాపారికి విక్రయించారని వివరించారు.ఆ భూమి ని వెంచర్గా మార్చి నాకు సంబందించిన భూమిలో 40సెంట్లు ఆక్రమించి కాంపౌండ్ గోడ నిర్మించినట్లు తెలిపారు. ఈ విషయం రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళమని వాళ్ళు వచ్చి ఆక్రమించిన స్థలం లో గోడ తొలగించమని చెప్పినా రియల్ ఎస్టేట్ వ్యాపారి గోడ తొలగించడం లేదని చెప్పారు. ఈ మేరకు కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించామని జిల్లా మేజిస్టేట్ అయిన కలెక్టర్ సమగ్రంగా విచారించి తమకు న్యాయం చేయవలసిందిగా కోరారు.

## పొలం చుట్టూ కంచె పీకేసిన గుర్తుతెలియని వ్యక్తులు



**సిద్దవటం సూర్య వాస్తవం:** సిద్దవటం మండలం పెద్దపల్లి రెవెన్యూ బొగ్గిడివారి పల్లి పంచాయతీ సర్వే నెంబర్ 33/3 గుర్రం వెంకటసుబ్బయ్య భూమిలో గుర్తుతెలియని వ్యక్తులు తన పొలం చుట్టూ ఉన్న కంచను పీకేశారని ఆదివారం ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మిలటరీలో పనిచేయడంతో ప్రభుత్వం సదరు భూమికి పట్టా మంజూరు చేసిందన్నారు. తన పొలం చుట్టూ వేసిన కంచెను గుర్తు తెలియని వ్యక్తులు తొలగించారన్నారు. ఈ మేరకు ఈ ఘటనకు సంబంధించి సమగ్ర విచారణ కోసం సిద్దవటం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆయా భూమికి సంబంధించిన డాక్యుమెంట్లన్నీ తమ వద్ద ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

## పందుల సంచారాన్ని కట్టడి చేయండి

**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం):** నియోజకవర్గ కేంద్రమైన రైల్వేకోడూరులో పంచాయతీ అధికారులు పందుల సంచారాన్ని అరికట్టాలని రైల్వే కోడూరు స్థానిక ప్రజలు కోరుతున్నారు. పట్టణం లోని మూతబడిన సినిమా థియేటర్ వద్ద పంచాయతీ సిబ్బంది చెత్తను తొలగించక



పోవడంతో పందుల సంచారం చాలా అధికమైందిన స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో ఉన్న పంచాయతీ ఉప సర్పంచ్ శివ సాయి పందుల పెంపకం యజమానులతో మాట్లాడి, ఎట్టకేలకు పట్టణంలో పందుల సంచారాన్ని చాలావరకు అరికట్ట గలిగారు. ప్రస్తుత పంచాయతీ అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మొక్కుబడి చెల్లించుకున్న ముక్కా రూపానంద రెడ్డి



**రైల్వే కోడూరు, సూర్య వాస్తవం:** మండలంలోని చియ్యవరం కమ్మపల్లిలో గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు గ్రామములో జరుగుతున్న గంగమ్మ తల్లి జాతరకు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరూ ముక్కారూపానందరెడ్డిని చూడగానే హర్షాదిరేఖలు వ్యక్తం చేశారు. ఎంతో కాలంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది వస్తుంది,అనే నమ్మకంతో దేవతకు మొక్కులు కోరగా ఎట్టకేలకు తెలుగుదేశం పార్టీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎట్టకేలకు ఉమ్మడి జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ గెలుపు కావడం అదే కోవలో గ్రామస్తులు కోరికలు తీరడంతో మరింత ఉత్సాహంగా గ్రామ దేవతకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ముక్కారూపానందరెడ్డి గ్రామస్తులతో ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొనడం ఎంతో సంతోషించదగ్గ విషయమనట్లు గ్రామస్తులు హర్షాదిరేఖలు వ్యక్తం చేశారు. అనంతరం గ్రామస్తులు ముక్కా రూపానందరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముక్కా వరలక్ష్మి, కుటుంబ సభ్యులు,రాష్ట్ర తెలుగు యువత నాయకులు సాయి వికాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్, తాతంశెట్టి నాగేంద్ర, తల్లెం రమణారెడ్డి పిసిఎన్ బ్రదర్, కట్ట మనోజ్, ఎన్ ఎస్ ఆర్, బొక్క చలపతి, గిరి నాయుడు, జయ ప్రకాష్, గౌతమ్ రాజు, సతీష్ రాజు, మాజీ ఎంపీపీ వెంకట్రామయ్య, కొండేటి రమణ, కొక్కంటి మహేష్ తో పాటు తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా సాధు గోపాలకృష్ణ ప్రమాణ స్వీకారం



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** స్థానిక యర్రగుంట్ల రోడ్డు లోని రెడ్ల కళ్యాణ మండపంలో ఆదివారం రోటరీ క్లబ్ డిస్టిక్ 3160 గవర్నర్ గా సాధు గోపాలకృష్ణ, రోటరీ క్లబ్ ప్రొద్దుటూరు అధ్యక్ష, కార్యదర్శులు, మిడ్ టౌన్ రోటరీ క్లబ్ ప్రొద్దుటూరు అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా మాజీ వరల్డ్ రొట్రాక్ట్ చైర్మెన్ రవి వడ్లమాని విచ్చేసి డిస్టిక్ గవర్నర్ గా సాధు గోపాలకృష్ణతో ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే డిస్టిక్ గవర్నర్ సాదు గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా రోటరీ క్లబ్ సేవలు డిస్టిక్ లో సంఘ సేవ చేయడానికి తన వంతు ప్రయత్నిస్తానని తెలిపారు అలాగే మాజీ గవర్నర్ మణిక్ పవర్, వేమన సతీష్ ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ నుండి అసిస్టెంట్ గవర్నర్ గా మల్లికార్జున మరియు నూతన అధ్యక్షులు బాల సూర్యరావు, కార్యదర్శి శ్రీధర్ శర్మ, నూతన మిడ్ టౌన్ రోటరీ క్లబ్ అధ్యక్షులు తుకారం, కార్యదర్శి రాజు ప్రమాణస్వీకారం మహోత్సవంలో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్ రాంప్రసాద్ రెడ్డి మాజీ కార్యదర్శి గజ్జల వెంకటేశ్వర రెడ్డి, ప్రభు, తాండవ కృష్ణ, జాకీర్ అహ్మద్, కేటీరెడ్డి, డిస్టిక్ మీడియా చైర్మన్ అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సంస్కృతి సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు సన్మానం



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):**స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం నందు ఆదివారం ప్రొద్దుటూరు హిందూ సంస్కృతి సంఘాల (ఏబీవిపి, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ శివ సంఘం) ఆధ్వర్యంలో 6వ సారి ఎమ్మెల్యేగా గెలుపొందిన నంద్యాల వరదరాజులరెడ్డికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్లిఖార్జున రావు, చీతీరాల నాగార్జున రావు, బిజెపి నాయకులు గొర్రె శ్రీనివాసులు, నరేంద్ర, నాగమునిరెడ్డి, వంకదార వీరభద్రయ్య, ప్రముఖ వైద్యులు లక్ష్మి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక తహశీల్దారు కార్యాలయం ఆవరణంలో ఉన్న ప్రొద్దుటూరు తాలూకా పెన్షనర్స్ అసోషియేషన్ వారు 6వసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన నంద్యాల వరదరాజులరెడ్డికి ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, అసోషియేషన్ ప్రెసిడెంట్ చెన్నారెడ్డి, సెక్రెటరీ వెంకటయ్య యాదవ్, ట్రెజరర్ దొడ్ల లక్ష్మన్న, ప్రముఖ కంటి వైద్య నిపుణులు రామామునిరెడ్డి, రిటైర్డ్ లెక్చరర్ దస్తగిరిరెడ్డి, విశ్రాంత ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేని కలిసిన పబ్లిక్ హెల్త్ ఎస్ఈ, ఈఈ

ప్రొద్దుటూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డిని ఆదివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఈ శ్రీనాథ్ రెడ్డి, ఈఈ చెన్నకేశవరెడ్డి కలసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరులో పారిశుధ్యం సమస్య ప్రధానంగా ఉందని ప్రధాన కాలువైన మదూరు కాలువకు అనుసంధానంగా ఉన్న కొత్తపల్లె ఛానెల్ దొరసానిపల్లె ఛానెల్ ద్వారా ప్రవహించే మురుగునీటిని రురల్ ప్రాంతాలలో ఒక సంపును ఏర్పాటుచేసేవిధంగా త్వరలో చర్యలు చేపట్టాలని వాటికి కావలసిన అంచనాలను తయారు చేయాలని వివరించారు. వారి వెంట పురపాలక కమిషనరు రఘునాధరెడ్డి పాల్గొన్నారు.

## అన్నమయ్య తైక్వాండో అకాడమీ విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ ప్రధానం చేసిన ఎమ్మెల్యే

**రాజంపేట టౌన్ సూర్య వాస్తవం :** అన్నమయ్య తైక్వాండో అకాడమీ లో మాస్టర్ సగినాల పిచ్చయ్య వద్ద శిక్షణ పొందుతున్న సయ్యద్ మొహమ్మద్ ఉమర్, ధనకోటి హర్షవర్ధన్ ఆచారిలు ఈనెల 28 నుండి 30 వ తేదీ వరకు తైక్వాండో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ హర్ష వర్ధన్ ప్రధాన కార్యదర్శి టి చంద్రమౌళి ఆధ్వర్యంలో విశాఖపట్నం లో నిర్వహించిన బ్లాక్ బెల్ట్ టెస్ట్‌లో రాజంపేట విద్యార్థులు సయ్యద్ మొహమ్మద్ ఉమర్, ధనకోటి హర్షవర్ధన్ ఆచారిలు ఫస్ట్ డాన్ బ్లాక్ బెల్ట్‌కు ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి బెల్ట్ ప్రధానం చేసి విద్యార్థులకు దుస్సాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో తైక్వాండో కోచ్ జాహిద్ అలి, జ్ఞాన సాయి, డీలర్ సుబ్బరామిరెడ్డి, సయ్యిద్ అహ్మద్,శ్రీనివాసులు ఆచారి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు తాము వారి పక్షాన చేసే పోరాటంలో ఐనా మద్దతివ్వాలి

**- మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ప్రజలు తాము వారి పక్షాన చేసే పోరాటంలో ఐనా మద్దతివ్వాలని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వసంత పేటలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాము ఓడామని, ప్రజలు మోసపోయారని, తాము ప్రజల తరపున పోరాటం చేస్తే, ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు.ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలైందని, కానీ ప్రజలు మాత్రం టిడిపి కూటమి ప్రభుత్వం చేతిలో మోసానికి గురయ్యారని, నూతనంగా ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటైన టిడిపి కూటమి ప్రభుత్వాన్ని తాను కనీసం సంవత్సరం రోజుల పాటు విమర్శించకూడదని అనుకున్నామని, కానీ మెగా డీఎస్సీ, ఫించన్ల విషయంలో ప్రజలను మోసం చేస్తే ప్రశ్నించాల్సి వచ్చిందని వివరించారు. వృద్ధాప్య, వితంతు ఫించన్లు 4000 రూపాయలకు పెంచడంతో పాటు, ఏప్రిల్, మే, జూన్ నెలల్లో బకాయి కలిపి 7000 అందిస్తామని తెలిపారని, వారికి ఇవ్వడం ఆనందకరమన్నారు. వికలాంగుల ఫించన్ కూడా 6000 కు పెంచి, మిగిలిన బకాయి, అదేవిధంగా మంచానికే పరిమితమైన వారికి 10,000 రూపాయలు, డయాలసిస్ పేషంట్లకు 15,000 ఏప్రిల్ నుంచి బకాయిలు కూడా అందించాలని డిమాండ్ చేశారు. ఫించనర్స్ ను తొలి మోసం చేశారని, అదేవిధంగా డీఎస్సీ క్రింద 50,000 ఉద్యోగాలు భర్తీ చేయాల్సి వుండగా జగన్ గతంలో వదిలిన 6000 డీఎస్సీ పోస్టులకు 10000 కలిపి వదలడం నిరుద్యోగ యువతకు చేసిన మోసమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదు..



**చిట్వేల్ సూర్య వాస్తవం :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటరాజు పల్లె నందు గణిత పాఠశాల సహాయకులు అయిన ఆకుల.చంగయ్య పదవి విరమణ చేయడం జరిగింది. ఈ పదవి విరమణ మహోత్సవానికి చిట్వేలు మండలం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టీయూ సభ్యులు మాట్లాడుతూ, చంగయ్య గారు ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి ,జీవితంలో ఎంతోమందికి ఉన్నత శిఖరాలకు ఎదిగేలా చేసిన చంగయ్య సేవలు మరువలేనివని, గణితాన్ని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధిస్తూ, పిల్లలందరికీ అభిమాన ఉపాధ్యాయులయ్యారు. విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచడంలో ప్రముఖ పాత్ర వహించారు. పాఠశాల అభివృద్ధిలో తన పాత్ర మరువలేనిదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎస్ టి యు మండల అధ్యక్షుడు ఆర్ .చెన్న కేశవ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి పి రాజశేఖర్,స్టేట్ కౌన్సిలర్ కె .హరినాథ్ ,జిల్లా కౌన్సిలర్స్ బి దుర్గ రాజు,కె .యుగంధర్, బాల సుబ్రహ్మణ్యం,యస్ టి యు సభ్యులు డి .శ్రీనివాసులు పాల్గొన్నారు.

## శ్రీ గంగమ్మ తల్లి మొక్కుబడి కార్యక్రమంలో పాల్గొన్న బత్యాల

**రాజంపేట టౌన్ సూర్య వాస్తవం :** ఆదివారం రాజంపేట మండలం తాళ్లపాక పంచాయతీ యల్లాగడ్డ గ్రామంలో నాగినేని నారాయణ నాయుడు-సుబ్బరత్నమ్మ, నాగినేని ప్రసాద్ నాయుడు, బొట్టా నాగమ్మ గార్లు "శ్రీ గంగమ్మ తల్లికి" మొక్కుబడి తీర్చుకొని ప్రత్యేక విందు ఏర్పాటు చేయగా వారి ఆహ్వానం మేరకు ఆ విందు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడుఈ విందుకు విచ్చేసిన ఆయనకు వారు శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించి బానసంచా పేలుస్తూ ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమం అనంతరం తాళ్లపాక అన్నమాచార్యులు వారి ఆర్చ్ సమీపంలో ఉన్న రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు బ్రిక్స్ ఫ్యాక్టరీ వద్ద అక్కడికి విచ్చేసిన కార్యకర్తలతో కాసేపు సరదాగా గడిపి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు బత్యాల గఅభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నేటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా 'స్టాప్ డయేరియా' కార్యక్రమం

## -కేంద్రం ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ సర్వ సన్నద్ధం

## -ఐదేళ్ల లోపు చిన్నారుల్లో డయేరియా మరణాల్ని నిరోధించడమే లక్ష్యం

**రాజంపేట డివిజన్ ప్రత్యేక ప్రతినిధి సూర్య వాస్తవం:** జులై 1 నుండి ఆగస్టు 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 'స్టాప్ డయేరియా' అవగాహన ,ప్రచార, కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏపీ వైద్య ఆరోగ్య శాఖ సర్వ సన్నద్ధమయ్యింది. వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యా శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ , స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు దిశానిర్దేశం మేరకు అన్ని జిల్లా, సెకండరీ హెల్త్ ఆసుపత్రులు , వైద్య ఆరోగ్య శాఖాధికారులకు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ డాక్టర్ యస్. వెంకటేశ్వర్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏపీ వైద్య ఆరోగ్య శాఖ నిర్వహిస్తోంది.ఐదేళ్ల లోపు చిన్నారుల్లో ప్రాణాంతకంగా మారుతున్న డయేరియా వ్యాధిని నిరోధించి మరణాల బారిన పడకుండా ఉండేందుకు కేంద్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ 'స్టాప్ డయేరియా' ప్రచార కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ మేరకు జూన్ 14 నుండి సన్నాహక చర్యల్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టగా , జులై 1 నుండి ఆగస్టు 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అన్ని ఏర్పాట్లూ చేసింది. డయేరియా (నీళ్ళ విరోచనాల) కారణంగా సంభవిస్తున్న చిన్నారుల మరణాలను నిరోధించడమే లక్ష్యంగా దీన్ని రూపొందించారు. ఇప్పటికే అమలులో ఉన్న డయేరియా నివారణ కార్యక్రమంలో ఐదేళ్లలోపు పిల్లలకు ఓఆర్ఎస్ ఇవ్వడంతో పాటు రెండు వారాల పాటు జింక్ ట్యాబ్లెట్లు ఇస్తున్నారు. దీన్ని మరింత విస్తరించి కొత్తగా రూపొందించిన స్టాప్ డయేరియా కార్యక్రమంలో ఐదేళ్లలోపు పిల్లలకు 2 ఓఆర్ఎస్ ప్యాకెట్లతో పాటు 14 రోజులకు సరిపడా జింక్ ట్యాబ్లెట్లను కూడా అందజేస్తారు. అంతేకాకుండా డయేరియా వ్యాధి నిరోధానికి పూర్తి స్థాయిలో తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించేందుకు గాను 2 నెలల పాటు సుదీర్ఘ ప్రచార కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం అమలులో వైద్య ఆరోగ్య శాఖతో పాటు గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, పట్టణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమం , గిరిజన సంక్షేమం వంటి పలు ప్రభుత్వశాఖలు భాగస్వామ్యమయ్యేలా వైద్య ఆరోగ్య శాఖ స్టాప్ డయేరియా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఐదేళ్ల లోపు చిన్నారుల్లో నీళ్ల విరేచనాల నిరంతర సమస్యను పరిష్కరించడానికి, మరణాలను పూర్తి స్థాయిలో నిరోధించడానికి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ దీర్ఘకాల ఇంటెన్సిఫైడ్ డయేరియా కంట్రోల్ ఫోర్ట్‌నైట్ (ఐడిసిఎఫ్) కార్యక్రమాన్ని 'స్టాప్ డయేరియా ' పేరుతో కొత్తగా రూపొందించింది. 2014లో ప్రారంభమైన ఈ కార్యక్రమం, డయేరియా సమస్యను నిరోధించడం, దాని నుండి చిన్నారులను రక్షించడం, చికిత్స అందించడం వంటి చర్యలు తీసుకుంటోంది. తాజాగా ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ఎస్)తో పాటు జింక్ ట్యాబ్లెట్ల వినియోగాన్ని పెంచడంపై దృష్టి సారించింది. కాగా కొత్తగా చేపట్టిన ఈ కార్యక్రమంలో డయేరియా , వ్యక్తి గత, పరిసరాల పారిశుధ్య నిర్వహణ, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, టాయిలెట్ల నిర్వహణ , శుభ్రత , చిన్నారులకు ఓఆర్ఎస్ అందించడం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ రెండు దశల్లో ఈ కార్యక్రమాన్నిఅమలు చేయనున్నారు. మొదటి దశలో స్టాప్ డయేరియా సన్నాహక కార్యక్రమం జూన్ 14 నుండి 30 వరకు వరకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టగా , రెండో దశ కార్యక్రమాన్ని జూలై 1నుండి ఆగస్టు 31 వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుంది. ఈ సమయంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఆశా వర్కర్లు , ఎఎన్ ఎం , సిహెచ్వో ల ద్వారా పంపిణీ చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాట్లు చేసింది. ఐదేళ్లలోపు పిల్లలున్న ఇళ్లకు వీరు వెళ్లి డయేరియా బారిన పడకుండా ఉండాలంటే ఎటువంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి, డయేరియా బారిన పడ్డాక ఏంచేయాలి అనే అంశాలపై అవగాహన కల్పిస్తారు. డయేరియా సోకిన వెంటనే ఓఆర్ ఎస్ ద్రావణాన్ని తయారు చేయడం , వాడడం వంటి విషయాల్ని వివరించడమే కాకుండా డయేరియా ఉన్నట్లు సమాచారమందిస్తే 14 రోజులకు సరిపడా జింక్ ట్యాబ్లెట్లను కూడా అందించేలా చర్యలు తీసుకుంటారు. దీంతో పాటు వ్యక్తిగత, పరిసరాల శుభ్రత, టాయిలెట్ల నిర్వహణ, సబ్బుతో చేతులు కడుక్కోవడం, సురక్షిత నీటి వాడకం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారు. తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ప్రచార సామగ్రిని ఆశా, ఎఎన్ ఎం, సిహెచ్వో ల బృందాలకు అందజేసింది. స్టాప్ డయేరియా సన్నాహక కార్యక్రమాన్ని జూన్ 24న కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ కుటుంబ సంక్షేమ శాఖామంత్రి జె.పి.నడ్డా న్యూఢిల్లీలో ప్రారంభించిన విషయం తెలిసిందే. లిస్టాప్ డయేరియా ప్రచారంలో ప్రధానాంశాలు ఆరోగ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఆరోగ్య వసతుల్లో సరైన నిర్వహణ, అవసరమైన వైద్య సామాగ్రి (ఓఆర్ఎస్, జింక్) లభ్యతను నిర్ధారించడం. స్వచ్ఛమైన నీటిని అందుబాటులోకి తేవడం, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం. సురక్షితమైన తాగునీరు, మెరుగైన పారిశుద్ధ్యాన్ని అందించడానికి పటిష్టమైన నాణ్యతా నియంత్రణ చర్యలు, స్థిరమైన పద్ధతుల్ని అమలు చేయడం,పోషకాహార కార్యక్రమాల్ని మెరుగుపరచడం, మెరుగైన పోషకాహార కార్యక్రమాల ద్వారా అతిసార వ్యాధులకు ప్రధాన కారణమైన పోషకాహార లోపాన్ని పరిష్కరించడం, పరిశుభ్రతకు సంబంధించి అవగాహన కార్యక్రమాల్ని ప్రోత్సహించడం, సమగ్ర పరిశుభ్రత విద్యా కార్యక్రమాల ద్వారా పిల్లల్లో అవగాహన కల్పించేందుకు పాఠశాలల్ని సన్నద్ధం చేయడం, అలాగే ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించడం వంటి కార్యక్రమాల్ని చేపట్టేలా స్టాప్ డయేరియాను రూపొందించారు.



## రేణిగుంట విమానాశ్రయంలో బత్యాలకు ఘన సన్మానం

**రైల్వేకోడూరు( సూర్య వాస్తవం ):** తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హైదరాబాదు వెళ్లి శనివారం మాజీ ఎమ్మెల్సీ, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయలు తిరిగి తిరుపతికి వస్తున్న విషయాన్ని తెలుసుకున్న పలువురు ఆత్మీయులు, శ్రేయోభిలాషులు నెల్లూరికి చెందిన షోయబ్, ఉస్మాన్, హుస్సేన్, అజీజ్, శ్రీనివాసులు, జమాలుద్దీన్, ఖలీల్ రేణిగుంట విమానాశ్రయకు వెళ్లి ఆయనను శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి పార్టీల ఓటమి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.




## మండలంలో ఎన్డీఏ విజయోత్సవ సభ నిర్వహణ

**పులిచెర్ల సూర్య వాస్తవం:**పులిచెర్ల మండలం మంగళంపేటలో ఆదివారం ఎన్.డి.ఏ కూటమి విజయోత్సవ సభను పులిచెర్ల మండల అధ్యక్షులు చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామాలలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమితోనే పేద ప్రజల అభ్యున్నతి సాధ్యమవుతుందన్నారు. అనంతరం జనసేన పార్టీ బలోపేతానికి గ్రామస్థాయిలో తీసుకోవలసిన చర్యలపై కార్యకర్తలకి అవగాహన కల్పించారు.


పులివెందుల, వైజాగ్, అనంతపురం, హిందూపురం పట్టణాల్లో నిర్మిస్తున్న ఏపి హౌసింగ్ గృహాలకు,
మా బ్రిక్స్ సరఫరా చేశాము. మరియు పులివెందుల మెడికల్ కళాశాల భవనాల నిర్మాణానికి మా బ్రిక్స్(ఆర్‌బిఐ) ను
సరఫరా చేశాము. గన్నవరం, రేణిగుంట ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, మరియు
కడప ఎయిర్‌పోర్టు పార్కింగ్ టైల్స్‌కు సరఫరా చేశామని తెలుపుటకు సంతోషిస్తున్నాము. కాంక్రీట్ బ్రిక్స్,
53 గ్రేడ్ ఓపిసి సిమెంట్‌తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
అధునాత సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన మిషనరీతో మా వద్ద రోజుకు 50 వేల నుండి లక్ష బ్రిక్స్
పటిష్టమైన (3x4x9)-(6x8x12)-(6x8x16) (4x8x12)-(4x8x16) ఇంటర్ లాకింగ్ బ్రిక్స్, పార్కింగ్ టైల్స్,
పేవర్ బ్లాక్స్, కాంపౌండ్ వాల్ ప్లేట్స్, పోల్స్ తయారు చేసి మీరు కోరిన ప్రదేశానికి సప్లై చేయబడును.
Interlocking Pavers
ట్రాన్స్‌పోర్టు, లోడింగ్ అన్ లోడింగ్ సౌకర్యం కలదు. ఇంకా నిర్మాణ పనులకు కావలసిన మెటీరియల్
సెంటరింగ్, బార్బెండింగ్, స్టీల్ వర్క్ మరియు మ్యాన్ పవర్ సప్లై సౌకర్యము కలదు.
బ్రిక్స్ కావాల్సిన వారు
ఈ క్రింది నెంబర్లకు సంప్రదించండి.
సెల్ : 7672042522, 8500425222,
8500425111 .
RBI
BRICKS
RELIABLE BRICK INDUSTRIES
ఇట్లు మీ....
మొగల్ ఇర్షాద్ బేగ్
కదిరి
సెల్ : 76720 42522, 85004 25222,
85004 25111

# ఎమ్మెల్యే చొరవతో నూతన ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభం

**తవణంపల్లె సూర్యవాస్తవం:** పూతలపట్టు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఆర్టీసీ బస్సు సర్వీసులు లేదన్న విషయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మోహన్‌కు ప్రజలు తెలిపారు. ఈ విషయంపై ఆయన వెంటనే దృష్టి పెట్టి ఆదివారం పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లె మండలం, ఏ.గొల్లపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన బస్సు సర్వీసును జెండా ఊపి ఆయన ప్రారంభించారు.తమనియోజకవర్గంలో కాణిపాకం దేవస్థానం ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటని అలాంటి పుణ్యక్షేత్రానికి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా బస్సు సర్వీసు తీసుకురావడం తనకెంతో ఆనందంగా ఉందని తెలిపారు. సుమారు పదేళ్ళ తర్వాత కాణిపాకం-బంగారు పాళ్యం (వయా) అరగొండ, ఏ.గొల్లపల్లె మధ్య ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించి గ్రామీణ ప్రాంతాల ప్రజల సమస్యను ఎమ్మెల్యే మురళిమోహన్ పరిష్కరించారు. ఆ తర్వాత పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళి మోహన్ ప్రయాణికులతో నిండిన ఆర్టీసీ బస్సును డ్రైవ్ చేస్తూ ప్రజలను ఆశ్చర్యానికి గురి చేశారు. అనంతరం స్వయంగా బస్సు టిక్కెట్ కొని ప్రయాణికులతో కలిసి ప్రయాణం చేశారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన తర్వాత ప్రయాణికుల ఆనందానికి అవధు ల్లేకుండా పోయాయి. ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏ.గొల్లపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మురళిమోహన్ ప్రసంగిస్తూ.. నేను అందరిలా ప్రజాప్రతినిధిని కాదని, నిత్యం ప్రజల మధ్యన ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కరించే వ్యక్తినని చెప్పారు. ఐదేళ్ల పాటుమీతో ఇలాగే కొనసాగుతానని ఆయన తెలిపారు. ఏ సమస్య ఉన్నా నేరుగా తన దృష్టికి ప్రజలు తీసుకుని రావచ్చని, తనే నేరుగా పరిష్కరిస్తానంటూ హామీ ఇచ్చారు. తనకు ఎమ్మెల్యే హోదాప్రజలుఇచ్చారని,వారిశ్రేయస్సు పరమావధిగా శిరసా వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఎల్లప్పుడు ఉంటానని చెప్పారు. దాదాపు పదేళ్ళగా ఏ.గొల్లపల్లె సమీప ప్రాంతాల ప్రజలు బస్సు సర్వీసు లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయంతనదృష్టికిరాగానేవెంటనే ఆర్టీసీ అధికారులకు చెప్పి బస్సు సర్వీసును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే మహిళలు, విద్యార్థులు, ప్రజలు బస్సు సర్వీసును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మురళిమోహన్ కోరారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్, నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

# అభిమానుల మధ్యలో జన్మదిన సంబరాలు



**గుంతకల్లు ప్రతినిధి (సూర్య వాస్తవం) :** గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసన సభ్యుడు మధుసూదన్ గుప్తా.గుత్తి స్వగృహమునందు. జన్మదినం సంబరాలు ఆదివారం అభిమానుల మధ్యలో జరుపుకున్నారు అనంతరం గుప్తా అభిమానులు మాట్లాడుతూ మీలాంటి నాయకుడు సంతోషంగా ఉంటే ప్రజలు ఎప్పుడూ సంతోషంగా ఉంటారు ఎందుకంటే కొంతమంది స్వార్థపరులు రాజకీయ నాయకులు ప్రజాప్రతి నిధులు అయినప్పుడు అవసరం తీరిపోయాక నువ్వు ఎవరు అనే విధంగా. ఉన్నారు నియోజక వర్గంలోనే మీలాంటి నాయకుడు అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న కార్యకర్త ఎవరైనా వస్తే వెంటనే సమస్య పరిష్కరించేందుకే ప్రయత్నిస్తానన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే.మధుసూదన్ గుప్తా. మాట్లాడుతూ మీ అభిమానం దేవుడు ఆశీస్సులు ఉంటే ఎల్లప్పుడూ మీకోసమే పని చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మధుసూదన్ గుప్త అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నేడు ఆర్‌డిఓ ఆధ్వర్యంలో సామాజిక పెన్షన్లు పంపిణీ

**రాజంపేట రూరల్ సూర్యవాస్తవం :** రాజంపేటరూరల్ మండలములోని 19 గ్రామ సచివాలయములలో మొత్తం 7658 మంది పెన్షన్‌లబ్ధిదారులకు గానూ 5,24,46,500/- రూపాయలను రేపు ఉదయం 6.00 గంటల నుండిసచివాలయం ఉద్యోగుల ద్వారా ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుంది.అన్ని రాజంపేట ఎంపిడిఓ, తెలిపారుఈ కార్యక్రమంకి రాజంపేట ఆర్‌డిఓ తెలుగు దేశం పార్టీ నాయకులు సుగ వాసి బాలసుబ్రహ్మణ్యంఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అన్ని అన్నారు

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి సర్వం సిద్ధం : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, సూర్య వాస్తవం :** జూలై 1వ తేదీన సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీని ఎన్టీఆర్ భరోసా పేరుతో లబ్ధిదారులకు అందజేయబోతున్నామని, ఇందుకు సర్వం సిద్ధం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం కలెక్టరేట్లో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీపై పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు.- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల పెన్షన్ తో పాటు ఏప్రిల్ నుంచి 11 రకాల పెన్షన్లకు సంబంధించిన మూడు నెలల అరియర్స్ కూడా ఇవ్వబోతున్నామన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్లు పెంపకం కూడా చేయడం వల్ల పెంచినఅమౌంట్ ని ఇవ్వబోతున్నామని తెలిపారు. 11 కేటగిరీల వాళ్లకు పెన్షన్ ల మొత్తాన్ని 3,000 రూపాయలనుంచి4,000రూపాయలకు చేయడం, పూర్తిగావికలాంగులకు5,000 రూపాయలు నుంచి 15,000 రూపాయలకు పెంచడం జరిగిందని, పెంచిన అమౌంట్ ని జూలై 1వ తేదీన ఉదయం 6 గంటల నుంచి అందించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు వారి చిరునామాలో ఉదయం 6 గంటల నుంచి అందుబాటులో ఉండాలని సూచించారు. సోమవారం ఒక్కరోజే 100 శాతం పంపిణీచేసేలాప్రణాళికలురూపొందించా మన్నారు. జూలై ఒకటో తేదీన జిల్లాలో 2,89,508 మంది లబ్ధిదారులకు 197.44 కోట్ల రూపాయలను అందజేస్తున్నామన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను క్లస్టర్ మ్యాపింగ్ చేయడం జరిగిందని, 50 ఇళ్లకు ఒకరిని మ్యాపింగ్ చేశామని తెలిపారు. శని, ఆదివారాల్లో గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి లబ్ధిదారులకు ఉద్యోగుల పరిచయాలు చేయించచడంజరిగిందన్నారు.ఎవరెవరు ఉద్యోగులను తెలుసు కోలేదో వారు వెల్ఫేర్ అసిస్టెంట్, పంచాయతీ సెక్రటరీలను అడిగి తెలుసుకోవాలన్నారు. సోమవారం ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లు అందించడం జరుగుతుందని, ఇంటి వద్దకు వచ్చి పెన్షన్లు ఇచ్చేటప్పుడు ఉద్యోగులు లబ్ధిదారులకు తెలిసి ఉండాలన్నారు. పెన్షన్ డబ్బులు, అక్నాలెడ్జ్మెంట్ (పెన్షన్ తీసుకున్నట్లు అక్నాలెడ్జ్మెంట్ పై సంతకం లేదా వేలిముద్ర వేయాల్సిన అవసరం ఉంది), రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం ప్రింట్ చేసి లిఖితపూర్వకంగా ఉన్నటువంటిది అందజేయడం జరుగుతుందన్నారు. మొదటి రోజే పూర్తిగా పెన్షన్ల పంపిణీ అయ్యేలా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియకు అందరూ సహకరించాలని కోరారు.

# దహన సంస్కారాలు చేసుకొనుటకు జాగా లేక అవస్థలు పడుతున్న బ్రాహ్మణ ఆర్యవైశ్యులు

**పుల్లంపేట సూర్య వాస్తవం :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలంలోని బ్రాహ్మణ ఆర్యవైశ్యులకు దహన సంస్కారములు చేసుకోవడానికి నిర్ణీతమైన స్థలాన్ని కేటాయించాలి అంటూ గత నాలుగు సంవత్సరాలుగా ఆఫీసు చుట్టూ తిరుగుతూ ఉన్న పట్టించుకోవడం . దహన సంస్కారాలు చేసే జాగాలో పంచాయతీ వారు గ్రామములో ఉన్న చెత్తను తీసుకుని వచ్చి వేయడంతో అక్కడ పందులు స్వైర విహారం చేస్తూ కంపు కొడుతూ ఉండడంతో ప్రస్తుత మండల ప్రెసిడెంట్ శ్రీనివాసులు రెడ్డిని మేము దహన సంస్కారాలు చేసే స్థలంలో చెత్తను



వేస్తున్నారు దయచేసి ఇక్కడ వేయొద్దు అని తెలుపగా చెత్తను ఎక్కడ వేయాలో మీరే జాగా చూపించండి అని అడుగగా ఎక్కడ వేయాలో మీరే చూపించండి అంటూ వ్యంగ్యంగా సమాధానమిచ్చారు .మాకు సపరేట్గా జాగా కావాలని తెలుపగా ఎమ్మార్వో డిప్యూటీ తహసిల్దార్ నంసింహ కుమార్ మండల సర్వేయర్ ను పిలిచి వీరికి స్థలాన్ని కేటాయించి సబ్ డివిజన్ చేయవలసిందిగా తెలుపగా ఇంతవరకు ఎటువంటి స్పందన లేదు గతంలో మండలానికి ఒక సర్వేయర్ ఉండగా ఎన్నో పనులు పూర్తి అవుతూ వచ్చాయి. కానీ ఇప్పుడు సచివాలయానికి ఒక సర్వేర్ ఉన్న కూడా పనులు పూర్తి కావడంలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తూ ఉన్నారు వీరు ఎందుకోసంగా ప్రభుత్వము నుండి జీతాలు తీసుకుని పనిచేస్తున్నారు ఎందుకు చేయడం లేదు పని చేతకాకనా అసమర్థత అర్థం కావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ ఉన్నారు.

# అంగన్వాడీ సమస్యలు పరిష్కరించండి

## పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్‌కు సిఐటియు వినతి



**పూతలపట్టు సూర్యవాస్తవం:** పూతలపట్టు నియోజకవర్గంలో గల అంగన్వాడీల సమస్య పరిష్కారం కోసం శాసనసభలో కృషి చేయాలని ఆదివారం పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ కు సిఐటియు ఆధ్వర్యంలో బంగారుపళ్యం ప్రాజెక్టు, ఐరాల ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ ఆదివారం చిత్తూరు నందు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు, జిల్లా కార్యదర్శి షకీలా, ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు వరలక్ష్మి, మమతలు మాట్లాడుతూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేస్తామని ఇచ్చిన హామీలను సభలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అంగన్వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దుచేసి ఒకే యాప్ ను పెట్టాలని, గ్రాటివిటీ అమలు చేయాలని, తదితర సమస్యలతో పాటు యాదమరి మండలం ను గతంలో లాగా చిత్తూరు ప్రాజెక్ట్ లోనే ఉండేలా చూడాలని తెలిపారు. బంగారుపళ్యం రావడానికి అధిక ఆర్థిక ప్రయాసతో కూడుకున్న పరిస్థితని తెలిపారు. వేతనాలు ఇచ్చేది అంతంత మాత్రమే కాబట్టి మా అంగన్వాడీల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని చిత్తూరు ప్రాజెక్ట్ లో కలపాలని కోరారు. ప్రాజెక్టుల్లో అధికారులు వర్కర్లపై పెడుతున్నవేధింపులపైదృష్టిపెట్టాలని కోరారు. సమస్యలు విన్న శాసనసభ్యులు మురళీమోహన్ మీ సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం చేస్తానని,శాసనసభలోకూడాప్రస్తావిస్తాననిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గ అన్ని మండలాల అంగన్వాడీలు పాల్గొన్నారు.

# టైపిస్టు శీనుకు ఐసీడీఎస్ ఉద్యోగుల సన్మానం



**శ్రీ సత్యసాయి సూర్యవాస్తవం :** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం ఐసీడీఎస్ ప్రాజెక్టులో టైపిస్టుగా పని చేస్తూ డిప్యుటేషన్ పై నల్లచెరువు ప్రాజెక్టులో పని చేసిన శ్రీనివాసులు ఆదివారం ఉద్యోగ విరమణ చేశారు. కదిరి రూరల్ మండలం ఎర్రదొడ్డి గంగమ్మ ఆలయ ఆవరణలో సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్బంగా శ్రీనివాసులును పూలమాలలు, శాలువలతో సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు. ధర్మవరం, సీడీపీఓలు ఎర్రిలక్ష్మి, గంగరత్న, సూపర్ వైజర్లు ఖాజీ రఫీమున్నీసా, పద్మ, సత్య, జయ నల్లచెరువు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** పట్టణంలోని మైదుకూరు రోడ్డులో వుండే టూ వీలర్ మెకానిక్ రజాక్ అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ మెకానిక్ సోదరులు ఆదివారం ఆయనను కలిసి పరామర్శించి 25,500 రూపాయలు యునియాన్ తరుపున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అయూబ్, వైస్ ప్రెసిడెంట్ గాలి శివ, సెక్రటరీ రమణ, ట్రెజరర్ ఫరూక్, గోపాల్, తదితర మెకానిక్ సోదరులు పాల్గొన్నారు.



సూర్య వాస్తవం
Truth of News
http://www.suryavastavam.com
సోమవారం 1 జూలై 2024

# బలిజేపల్లి వారి అద్భుత సృష్టి సత్య హరిశ్చంద్ర

– ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



**మైదుకూరు సూర్య వాస్తవం :** తెలుగులో వచ్చిన వందలాది నాటకాల్లో బలిజేపల్లి లక్ష్మీకాంత కవి రచించిన సత్య హరిశ్చంద్ర మేల్బంతని, ఈ నాటకానికి ఉన్నంత గౌరవం తెలుగు నాటకాల్లో మరొక నాటకానికి లేదంటే అతిశయోక్తి కాదని, అది బలిజేపల్లి వారి అద్భుత సృష్టి అనివైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు.వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో కడప రాజీవ్ కల్చరల్ క్లబ్ లో ఆదివారం ఉదయం బలిజేపల్లి వారి 71వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఈనాటికి రెండు తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల్లో సైతం హరిశ్చంద్ర పద్యాలు పాడని వారు కనిపించరని అన్నారు.తెలుగు విశ్రాంత అధ్యాపకులు జీవకళ సత్యనారాయణ ప్రసంగిస్తూ బలిజేపల్లి వారు నాటకం రాసి వంద సంవత్సరాలు పైబడిన ఇప్పటికీ ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట హరిశ్చంద్ర ప్రదర్శింప బడందే సూర్యోదయం జరగదనే ధీమా వ్యక్తం చేశారు. మొదట రచయితల సంఘం వారు బలిజేపల్లి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. హరిశ్చంద్ర నాటకం లో ప్రధాన పాత్రలు పోషించి ప్రేక్షక ఆదరణ పొందిన కళాకారులు తక్కోలు సుబ్బన్న, వలసిగాండ్ల సుధాకర్, భూమి రెడ్డి స్వరూపారాణి, కవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, శూలం పోలయ్య లను ఘనంగా సత్కరించారు. తర్వాత ప్రసిద్ధ రంగస్థల కళాకారులు మందల మురళి, బ్యాంకు



గంగయ్య,బాలఓబయ్య,రామసుబ్బయ్యహరిశ్చద్ర నాటకం లోనిపద్యాలనురాగయుక్తంగాఆలపించారు. కార్యక్రమంలోజ్యోతి జార్జి, సంటెన్న,చెన్నయ్య, హరి పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి తన వంతు కృషి

– ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**మైదుకూరు సూర్యవాస్తవం :** మైదుకూరు: ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైదుకూరు ప్రిన్సిపల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి మరియు అధ్యాపక బృందం తమ కళాశాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్‌ని కోరారు.ప్రిన్సిపల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి ఉద్ఘాటిస్తూ అన్నారు, కళాశాల 2008లో ప్రారంభమైనప్పటికీ ఇప్పటివరకు శాశ్వత భవనాలు లేవు అని. ప్రస్తుతం తెలుగు గంగా కాలనీలో ఉన్న 5 ఎకరాల భూమిలో రూ. 12 కోట్లతో అధునాతన భవనాలను ఏర్పాటు చేయడానికి తగిన కృషి చేస్తాము అని వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శాశ్వత అధునాతన భవనాలనుఏర్పాటుచేయడానికితన వంతు కృషి చేస్తాననితెలియ జేయటంతో ప్రిన్సిపల్ నారాయణ రెడ్డి అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తూ,ఎమ్మెల్యే ఈ మద్దతుమాకళాశాలఅభివృద్ధికిఎంతో అవసరమైనదిఅని అన్నారు.తన వంతు సహాయసహకారాలుఅందిస్తారని"హామీ ఇవ్వడం వల్ల కళాశాల విద్యార్థులకు మెరుగైనవసతులుకల్పించడానికిఇదిఒకపెద్ద అడుగు అవుతుందని తెలిపారు.

## పండుగ వాతావరణంలో పెన్షన్ పంపిణీ



మండల అధ్యక్షుడు
ఆనంద రెడ్డి

**రామకుప్పం సూర్యవాస్తవం:** సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జూలై 1వ తారీఖున అవ్వ తాతలకు పండుగ వాతావరణం లో 7000 రూపాయలు పింఛన్ అందజేయడం జరుగుతుందని రామకుప్పం మండలం అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిఎం.నరసింహులుఆదివారం పేర్కొన్నారు. రామకుప్పం మండలంలో ఉదయం 6 గంటల నుండి పెన్షన్ పంపిణీ కార్యక్రమాని, ఎన్.డి.ఏ కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొని పింఛన్ లబ్ధిదారులకు ఇంటి వద్దకు వెళ్లి అందించాలని ఆనంద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## నిరాశ్రయులకు అల్పాహార పొట్లాలు పంపిణీ

**మైదుకూరు సూర్యవాస్తవం :** అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలోఖాజీపేట మండలంమూలవారిపల్లెగ్రామానికి చెందిన ఇల్లూరు రామమోహన్ రెడ్డి ధర్మపత్ని శ్రీమతిగంగాదేవిముద్దుల కుమార్తె చిన్నారి "రామ సాత్విక రెడ్డి" 3వ జన్మదిన సందర్భంగామైదుకూరుఆర్టీసీబస్టాండ్,వివిధఆలయాలవద్ద ఉన్న నిరాశ్రయులకు,బాటసారులకు,వృద్ధులకుసాధువులకుఅల్పాహారపొట్లాలను అందించడంజరిగింది.ఈ కార్యక్రమంలోవాగ్దాడంశివశంకర్, ఇల్లూరు రామ మోహన్ రెడ్డి, అక్షర ట్యూషన్ సెంటర్ నిర్వాహకులు దేవగుడి విజయ్ పాల్గొన్నారు.



# మన్‌కి బాత్ 111వ ఎపిసోడ్ కార్యక్రమం

బోయినపల్లి గ్రామంలో స్థానికులతో కలిసి పాల్గొన్న పోతు గుంట రమేష్ నాయుడు

**రాజంపేట ప్రతినిధి సూర్య వాస్తవం :** రాజంపేట మండలం బోయినపల్లి గ్రామంలో స్థానిక చేనేత కార్మికులతో కలిసి ప్రధానమంత్రి మనసులో మాట మన్ కీ బాత్ కార్యక్రమం దూరదర్శన్ వారి సహకారంతో ప్రత్యక్ష ప్రసారం అటు నరేంద్ర మోడీ ప్రసంగం ఇటు స్థానిక ప్రజల ప్రత్యక్ష ప్రసారంరెండువైపులనుండిజరిగినదిఇది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం మొత్తం మీద ఒక్క మన రాజంపేట మాత్రమే ఈ ప్రత్యక్ష ప్రసారం అవకాశం కల్పించిన కేంద్ర రాష్ట్ర పార్టీకి మొదటగా కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రధాన మంత్రి ప్రతినెల చివరి ఆదివారం తన మనసులో మాట కార్యక్రమం ద్వారా దేశ నలుమూలల ప్రజలు వివిధ వృత్తులు వారు కళాకారులు ఇలా అందర్నీ ప్రేరేపిస్తూ ప్రోత్సహిస్తూ భారత పౌరులుగా మన వంతు కర్తవ్యంగా ఏం చేయాలో ఒక్కొక్క ఎపిసోడ్లో చెప్తూ వస్తున్నారు. ఈరోజు జరిగిన ఎపిసోడ్లో ప్రతి ఒక్కరికి తల్లి పైన ప్రేమ ఉంటుంది ఆ ప్రేమను ఎలా వ్యక్తపరచాలో మనకు సందర్భం రాదు ఎందుకంటే తల్లికి మించిన ప్రేమ అభిమానం మరొకటి ఉండదు ఎవరికైనా కూడా అందుకు భారతదేశ పౌరులు అందరు కూడా తమ తల్లి పేరుతో ఒక చెట్టును నాటి సంరక్షించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు అలాగే మన మన్ కీ బాత్ కార్యక్రమం కూడా కువైట్ దేశంలో అరగంట రేడియో ద్వారా ప్రసారం చేయడం చాలా మంచి పరిణామం అని వారన్నారు అలాగే దుబాయిలోమనయోగదినోత్సవం పురస్కరించుకొని వారు ఆ ప్రాంతంలో యోగా చేయడం అలాగే మనం అరకులో పండించే కాఫీ గురించి ప్రస్తావించడం కేరళ రాష్ట్రంలో వర్షాకాలం వచ్చిందంటే మనందరికీ గుర్తొచ్చేది గొడుగు కేరళ రాష్ట్రంలో ఒక తెగవారు ప్రత్యేకమైన గొడుగులు తయారుచేసి అమ్ముతున్నారని అభి ఆన్లైన్లో కూడా దొరుకుతున్నాయనిప్రతిఒక్కరూ వారిని ప్రోత్సహించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలోబిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ .పాపయ్య బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ బిజెపి రైల్వే కోడూరు హెూ కన్వీనర్ గాదెల శ్రీనివాసులు బిజెపి పార్లమెంటు నాయకులు తోట నగేష్బిజెపిఓబీసీమోర్చాపట్టణఅధ్యక్షులు రమణాచారి బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రమణ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర బిజెపినాయకులుకేశ్రీనివాసులు స్థానిక బోయినపల్లి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# స్వచ్ఛభారత్ కార్మికుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి

ఏఐటీయూసీ మాదరాజు గంగాధర్



**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం):** రైల్వే కోడూరు మండలం భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడినటువంటి రాష్ట్ర ప్రభుత్వం ప్రజాప్రతినిధులు కార్మికుల త్వరిత గతిన సమస్యలను పరిష్కరించాలి. గ్రామ పంచాయితీ, స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్లో ఉన్నటువంటి వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మాదరాజు గంగాధర్ కార్మిక సమస్యల గురించి మాట్లాడుతూ గ్రామాల మురికినంతా శుభ్రం చేసి, ప్రజారోగ్యాన్ని పరిరక్షిస్తూ, ప్రజల కనీస అవసరాలు తీరుస్తున్న గ్రామ పంచాయితీ, స్వచ్ఛభారత్ కార్మికులు, టైం స్కేల్ వర్కర్ 2 నుండి 24 నెలల బకాయి జీతాలు చెల్లించి, కార్మికుల కుటుంబాలను పస్తుల నుండి కాపాడాలని, నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, గుర్తింపుకార్డులు, పిఎఫ్ , ఇఎస్ ఐ రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యూటీ, పెన్షన్‌తో పాటు మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు అమలు చేస్తున్న ఆక్యూపేషనల్ హెల్త్ అలవెన్సు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ,రాష్ట్రంలో 50 వేల మందికి పైగా కార్మికులు గ్రామపంచాయితీ పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్ విభాగాల ద్వారా ప్రజలకు సేవలందిస్తున్నారు. 1999లోనే వీరికి గుర్తింపు కార్డులు, కనీసవేతనాలు,పిఎఫ్,ఇఎస్ఐఅమలు చేస్తామంటూ 551 జీవోను నాటి ప్రభుత్వం జారీ చేసింది. కానీఇవేవీఈనాటికిఅమలు చెయ్యలేదు. కార్మికులు పోరాడి సాధించుకున్న జీవో నెం.132 ప్రకారం గుర్తింపుకార్డులు పిఎఫ్, ఇఎస్ఐ ప్రతినెలా 5వ తేది లోపు జీతాలు చెల్లింపు, దహన సంస్కారాలకు సహాయం, టెండర్లతో సంబంధం లేకుండా ఉద్యోగాలలో కొనసాగించాలని . స్వచ్ఛ భారత్ కార్మికులకు నెలకు 10 వేల రూపాయలకు తగ్గకుండా జీతాలు చెల్లించాలనే 680 జీవో వచ్చి 4 ఏళ్ళు గడుస్తున్నా నేటికీ ప్రభుత్వం అమలు చేయలేదు. గత 7 ఏళ్లుగా ఈ కార్మికులకు ప్రభుత్వాలు నేటికి జీతాలు పెంచాలేదు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం స్పందించి గ్రామపంచాయితీ,స్వచ్ఛభారత్‌కార్మికులు టైంస్కేల్ వర్కర్స్ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేస్తున్నాము.లేనిపక్షంలో కార్మికులందరినీ ఏకం చేసుకుని భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఏఐటీయూసీగా తెలియజేస్తున్నాము.

# ఎమ్మెల్యేను సన్మానించిన మైదుకూరు తాలూకా యన్జీవోలు



**మైదుకూరు సూర్య వాస్తవం :** ఇటీవల జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో మైదుకూరు నియోజకవర్గంఎమ్మెల్యేగాఎన్నికైన పుట్టా సుధాకర్ యాదవ్‌ని మైదు కూరు తాలూకా ఏపియన్జీవో అసోసియేషన్ అధ్యక్షులుగజ్జల చంద్రమౌళి, సెక్రటరీ మాచనూరు రాఘవయ్య,కోశాధికారిలక్కినేని బాబులు తాలూకా కార్యవర్గం బృందం శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించి హృదయ పూర్వక అభినందలు తెలియజేశారు. ఈ సందర్భంగా మైదుకూరు తాలూకా అధ్యక్ష కార్యదర్శులు చంద్రమౌళి, రాఘవయ్య లు మాట్లాడుతూ పుట్టా సుధాకర్ యాదవ్ ఎన్నిక కావడం వలన మైదుకూరు నియోజకవర్గం అభివృద్ధి కొరకు మరింతగా ముందుకు సాగుతుందని, మైదుకూరు నియోజకవర్గం ప్రజల అవసరాలు తీర్చడం ద్వారా సుస్థిరమైన మార్పులు తీసుకరాగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే మైదుకూరు తాలూకాలో అసోసియేషన్ కు భవనం లేనందున వెంటనే స్థలం ఏర్పాటుకు, భవన నిర్మాణానికి సహకరించాలని వారు ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు, అందులకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఏపియన్ జిల్లా ఏపియన్జీవో అధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు,రాష్ట్రఉపాధ్యక్షులువై.ప్రసాద్ యాదవ్, సెక్రటరీడి.రవికుమార్,కోశాధికారి నిత్యపూజయ్య, సహధ్యక్షుడుతిమ్మారెడ్డి,ఉపాధ్యక్షులు బాల పుల్లయ్య, పద్మనాభం, శ్రీనివాసులు వారి కార్యవర్గం, మైదుకూరు తాలూకా ఉపాధ్యక్షులు పెంచల్ రెడ్డి, రామ గుప్తా, ప్రభాకర్, రాజన్న,సంయుక్త కార్యదర్శి రామ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే బ్రిడ్జి కిందికి దూసుకుపోయిన కారు



**సిద్దవటం సూర్య వాస్తవం :** మండల పరిధిలోని కనుమల పల్లి సమీపంలో ఉన్న కోతుల మోరి వద్ద ఆదివారం తెల్లవారు జామున జరిగిన రైల్వే బ్రిడ్జి కిందికి కారు దూసుకుపోయిన ఘటనలోముగ్గురికితీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి నుంచి స్వస్థలమైన కడపకు కారులో వస్తుండగా కనుమలపల్లి కోతుల వంక మోరి వద్దకు రాగానే లారీని తప్పించబోయిన కారు రైల్వే బ్రిడ్జి కిందికి దూసుకుపోయింది. ఈఘటనలో కారులోని ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం కడప రిమ్స్ కు తరలించారు.

## ద్విచక్ర వాహనం అదుపు తప్పి బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్‌కు గాయాలు



**సిద్దవటం సూర్య వాస్తవం :** సిద్దవటం మండలంలోని భాకరాపేట నుంచి శనివారం రాత్రి బెటాలియన్ లోని తన గృహానికి వస్తున్న అనిల్ అనే హెడ్ కానిస్టేబుల్ ప్రయాణిస్తున్న పల్సర్ ద్విచక్ర వాహనం మధ్య గేటులో అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో హెడ్ కానిస్టేబుల్‌కు గాయాలయ్యాయి. గాయపడ్డ హెడ్ కానిస్టేబుల్ ను అటుగా వెళ్తున్న ఏపీఎస్పీ పోలీసులు గమనించి చికిత్స నిమిత్తం 108 వాహనంలో కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.

## అయ్యా! పవన్ కళ్యాణ్ గ్రామ పంచాయతీల సర్పంచులను ఆదుకోండి

**రైల్వే కోడూరు (సూర్యవాస్తవం):** రాష్ట్రంలో కూటమి ఏర్పాటు చేయడంలో జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఉపముఖ్యమంత్రిగా పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే . ఈనేపథ్యంలో ఇటీవల వైసిపి ప్రభుత్వం సర్పంచులకు ఉన్న సర్వహక్కులను కూలదోసి, వారికి రావలసిన నిధులను ఒక రూపాయి కూడా ఇవ్వకుండా పూర్తిస్థాయిలో సర్పంచులకు మొండి బకాయిలు ఉండడం రాష్ట్ర చరిత్రలో మొదటిగా ఆంధ్రప్రదేశ్ అని చెప్పుకోవచ్చు. ముఖ్యంగా ప్రధానమంత్రి కి లేని చెక్కు పవర్ సర్పంచ్ లకు ఉండడం ఎంతో ముఖ్య సమాచారం. అయితే గత ప్రభుత్వం సర్పంచులకు సర్వహక్కులు కల్పించిన కేవలంఒట్టిచేతలపరిపాలనకు మాత్రమే అంకితమయ్యారు. ముఖ్యంగా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పందన కార్యక్రమం ద్వారా స్పందన ఫిర్యాదుల వచ్చిన సర్పంచులకు ఎటువంటి ఆదాయం లేక ఉన్న అప్పులు చేసి తిప్పలు పడిన ఎన్నో సందర్భాలు సర్పంచులకు తెలుసు కేవలం సర్పంచ్ అనే మాట తప్ప ఆదాయం లేకుండా అప్పులు చేసుకుని తిప్పలపడ్డ సందర్భాలు సర్పంచులకు ఎన్నో అవాంతరాలు ఎదురైన సందర్భాలలో ఎట్టకేలకు కొంతమంది సర్పంచులు ఇండ్లకు తాళాలు వేసి పారిపోయిన సందర్భాలు, అదే కాకుండా అప్పుల వాళ్ళ దగ్గర లేనిపోని మాటలు అనిపించుకుంటూ నిత్యం ఇంట్లో లేకుండా బయట ప్రాంతాలకు వెళ్లిపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా సర్పంచులు వారి బంధువులు ఎన్నో సమస్యలను చేదు అనుభవాలను అనుభవించిన సందర్భాలు కోకొల్లలు. రైల్వే కోడూరు మండలంలో దాదాపు 21 పంచాయతీలు ఉండగా 21 పంచాయతీలలో సర్పంచులు పడుతున్న బాధలు కో కొల్లలు. ముఖ్యంగా అప్పటి ప్రభుత్వం 15వ ఫైనాన్స్ నిధులను పూర్తిస్థాయిలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుండా ఉండడంతో రాష్ట్రంలోని సర్పంచ్ లందరూ అప్పుల పాలైనట్లు పూర్తిస్థాయిలో సర్పంచులు వినిపిస్తున్నారు. నిధులు లేనప్పుడు సర్పంచులు పదవులు ఎందుకని ఎన్ని రోజులు అని అప్పులు తెచ్చి పెట్టాలా, అన్న ఆవేదనతో సర్పంచులు గగ్గోలు పడుతున్నారు. ఏదో తమ పంచాయతీకి కాస్త కూస్తో మంచి చేయాలని తపన ఉన్న రాష్ట్ర ప్రభుత్వం పైసలు ఇవ్వకపోవడంతో అప్పులే మిగులుగా ఉన్నాయని సర్పంచులు ఆరోపిస్తున్నారు. లక్షలాది రూపాయలు అప్పులు చేసుకొని తిప్పలు పడుతున్న సందర్భంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉమ్మడి ప్రభుత్వం తప్పక పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ రాష్ట్ర సర్పంచులపై దృష్టి కేంద్రీకరించాలని అప్పుల నుండి బయట పడేలా సహకరించాలని సర్పంచులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## పలు ప్రారంభోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే వరదరాజురెడ్డి



**ప్రొద్దుటూరు, (సూర్యవాస్తవం):** పట్టణంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజురెడ్డి ఆదివారం పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్థానిక గాంధీరోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రాండ్స్ కలెక్షన్స్ మల్టీ బ్రాండ్ షోరూంను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారు. ప్రజలకు మంచి బ్రాండెడ్ దుస్తులను అందించాలని సూచించారు. స్థానిక హోమస్ పేటలో విశాల్ మార్ట్ ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఇన్ఫినిటీ రెట్రో కేఫ్ (ఐస్ క్రీం ల్యాబ్) ను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, నాయకులు నల్లబోతుల నాగరాజు పాల్గొన్నారు. స్థానిక మైదుకూరు రోడ్డులోని కొత్తపల్లె సర్కిల్ నందు శ్రీనిధి డైరీ పార్లర్ యండి సురేష్ ఆహ్వానలమేరకు ఆదివారం డైరీ పార్లర్ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గురివిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు జొన్నలగడ్డ రవీంద్రబాబు పాల్గొన్నారు.

## ఐటీఐలలో రెండవ విడత అడ్మిషన్లు ప్రారంభం

**కడప బ్యూరో సూర్యవాస్తవం :** ఐటీఐ లలో రెండో విడత అడ్మిషన్లు ప్రారంభం జిల్లాలోనిప్రభుత్వ,ప్రైవేటుఐటీఐలలో2వవిడతఅడ్మిషన్లప్రక్రియ ప్రారంభమైనట్లు ప్రభుత్వ మైనాటీల ఐటీఐ జిల్లా కన్వీనర్, ప్రిన్సిపల్ ఎం. జ్ఞానకుమార్ తెలిపారు. ఆదివారంఆయనమాట్లాడుతూవిద్యార్థులు10వతరగతి పాస్/ఫెయిల్, ఇంటర్ పాస్/ ఫెయిల్ ఆపై విద్యార్హతలు కలిగిన వారు కూడా అడ్మిషన్లను పొందవచ్చని ఆయన తెలిపారు. అభ్యర్థులు తమ అప్లికేషన్లను ఆన్లైన్ ద్వారా iti.ap.gov.inఅనేవెబ్సైట్లోతమవివరాలనురిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.

## క్రమశిక్షణ, నిబద్దత గల ఉపాధ్యాయులు కుళ్లాయప్ప



**పోరుమామిళ్ల సూర్యవాస్తవం :** నిబద్దతగల ఉపాధ్యాయుడుగా,సంఘ నాయకుడుగా కుళ్లాయప్ప సేవలు అభినందనీయమని ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి తెలిపారు. మండలంలోని క్రిష్ణంపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో సోషియల్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ పదవీవిరమణ చెందిన సందర్భంగా ఆదివారం జి.పి. కుళ్లాయప్ప సన్మానకార్యక్రమం రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రఘునాథరెడ్డి మాట్లాడుతూ,35 సంవత్సరాల సర్వీసులో ఎందరో విద్యార్థుల ను తీర్చిదిద్ది మంచి ఉపాధ్యాయుడు గా పేరు పొందార న్నారు. ఎస్టీయులో జిల్లా ఉపాధ్యక్షుడుగా ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విశేష కృషి చేశాడన్నారు. వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసి ఉత్తమ ఉపాధ్యాయుడుగా పేరు పొందారన్నారు. ఆయన సేవలను కొనియాడారు. అనంతరం పోరుమామిళ్ల రీజియన్ పరిధిలోని కలసపాడు, ఎస్ఎకాశినాయన, బి.కోడూరు, పోరుమామిళ్ల మండలాల ఎస్టీయు నాయకులు కుళ్లాయప్పను శాలువా,పూలమాల, బహుమతులతో ఘనంగా సన్మానించి, బ్యాండు మేళాలతో ఊరేగింపుగా ఇంటి వరకు తీసుకువెళ్లి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కాశినాయన, గోపవరం ఎంఇవోలుఒ. నిర్మలమ్మ ,పి.రఘురాములు, ఎస్టీయు రాష్ట్రకార్యవర్గ సభ్యులు సురేష్ బాబు,రమణారెడ్డి, బాలగంగిరెడ్డి,రషీద్ ఖాన్, జిల్లాప్రధాన కార్యదర్శి ఎన్.సంగమేశ్వరరెడ్డి, రాష్ట్రకౌన్సిలర్లు సుబ్రమణ్యం, చంద్రహాసరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, సీనియర్ నాయకులు కుండా భాస్కర్,శంకరయ్య,వాకాచంద్రశేఖర్, ఈరి,బాలరాజు, సుబ్బారెడ్డి, నాలుగు మండలాల ఎస్టీయు కార్యకర్తలు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, కుళ్లాయప్ప బంధుమిత్రులు పాల్గొన్నారు.

## తవణంపల్లి నూతన ఎస్ఐగా ఎం.అనిల్ కుమార్



**తవణంపల్లి సూర్యవాస్తవం:** తవణంపల్లి మండలానికి జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ ఆదేశాలు మేరకు తవణంపల్లి పోలీస్ స్టేషన్ నందు ఆదివారం ఉదయం 10.10 గంటలకు ఎం.అనిల్ కుమార్ ఎస్సై గా బాధ్యతలు స్వీకరించినారు. మండలంలో శాంతి భద్రతలను కాపాడుతూ పోలీస్ స్టేషన్ కి వచ్చే భాదితులకు త్వరగా న్యాయం జరిగేలా ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా విధులు నిర్వహిస్తానని, దళారులను నమ్మవద్దని చెప్పారు. ఎం.అనిల్ కుమార్ ఇంతకు ముందు చిత్తూరు జిల్లా లో చిత్తూరు వన్ టౌన్, ఎన్ ఆర్ పేట, పెనుమూరు పోలీస్ స్టేషన్ లలో ఎస్.బి చిత్తూరు నందు విధులునిర్వహించారు. చిత్తూరు జిల్లా గురించి అవగాహన కలిగి ఉండడంతో శాంతి భద్రతల దృశ్య నిఘా పెంచుతామని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## పండుగల లక్ష్మీదేవి పదవి విరమణ

### ఈఓఆర్‌డి శశికళ - పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్



**గుంతకల్లు ప్రతినిధి సూర్య వాస్తవం :** గుంతకల్లు నియోజవర్గం పామిడి పంచాయతీలో పనిచేస్తున్నటువంటి పారిశుద్ధ కార్మికురాలు.ఎం లక్ష్మీదేవి పదవి విరమణ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్.సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా.ఈ ఓ ఆర్ డి శశికళ చంద్రశేఖర్ మాట్లాడుతూ మానవ జీవితంలో ఉద్యోగం రావడం ఎంత ముఖ్యమో. పదవి.విరమణ కూడా అంతే ముఖ్యము.సిబ్బంది ఆధ్వర్యంలో అందరూ కలిసి పండుగల చేసుకోవడం ఒక వరం ఎందుకంటే మన పామిడి.గ్రామంలో దాదాపు 30 సంవత్సరాలు నుంచి అందరికీ ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ అందరిని మనసులు దోచుకున్నటువంటి ఎం లక్ష్మీదేవి పదవి విరమణ త్వరగా వచ్చినందుకు ఎందుకంటే ఈమె అందరితోనూ ఆప్యాయంగా ఉండటమే గాక ప్రతి ఒక్కరూ ఎన్ని ఆటుపోట్లు పెట్టినా భూదేవి తరువాత తల్లి లాంటిదిపారిశుద్ధ కార్మికురాలు.లక్ష్మీదేవి ఎంతో మంది ఎన్నో రకాలుగా ఎన్ని ఇబ్బందులు గురిపెట్టిన బేబీ పట్టించుకోకుండా కచ్చితంగా డ్యూటీకి వచ్చి తను పను తాను చేసుకుని పోయేది ఈమధ్య కాలంలో ఆరోగ్యం సరిగ్గా లేనందున వజ్రకరూరులో ఉన్నప్పుడు వారి కుమారులు మా అమ్మకు ఇబ్బంది ఉందని చెప్పిన వెంటనే పై అధికారులు స్పందించి ఇక్కడకు మరల ట్రాన్స్ఫర్. చేయించుకున్నాము ఎంత మంచి మనసుంటే మరలఆమెకావాలని మేము తెప్పించుకు న్నామంటే మంచితనంఎంతవరకు ఉందో చెప్పగానే అందరికీ తెలిసినదనిఆమెసేవలుకొనియాడారు ఈ కార్యక్రమంలోమెప్మాచంద్రశ్రీనివాసులు. మైనుద్దీన్ భాష.అబ్దుల్ హుస్సేన్.సాకే ఓబ్లేష్. పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## టిడిపి ప్రతిష్టాత్మకంగా పింఛన్ల పంపిణీ



నగిరి బైరప్రసాద్

**బద్వేల్ సూర్య వాస్తవం:** బద్వేల్ టిడిపి సమన్వయకర్త రితీష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆదేశాల మేరకు రేపు జరగబోవు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులతో కలిసి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేపట్టాలని మండల పార్టీ అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద్ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ఉన్న కూటమి నాయకులు,కార్యకర్తలు పింఛన్ల పంపిణీ పై దృష్టి సారించాలని కోరారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన మొట్టమొదటి రోజే పెన్షన్ పెంపుపై సంతకం పెట్టి ప్రజల మన్ననలు పొందిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. జరగబోవు రోజుల్లో పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తామని పేర్కొన్నారు.